నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
16 ఏప్రిల్
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




# త్వరలో ఏపీ రోడ్లపైకి ఉచిత బస్సులు..!

- కసరత్తు పూర్తి చేసిన ప్రభుత్వం
- మార్గదర్శకాలు రూపొందించిన ఆర్టీసీ
- ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మహిళలు
- ఆర్టీసీ త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు
- ఖర్చులు తగ్గించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

మహిళలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఉచిత బస్సులు త్వరలో రోడ్డు ఎక్కే అవకాశం ఉంది. ఉచిత విధి విధానాలను ఇప్పటికే ఏపీఎస్ఆర్టీసీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు అనుగుణంగా విధి విధానాలను రూపొందించారు. ఇట్లా ఉండగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా రాష్ట్రానికి ఎలక్ట్రిక్ బస్సులు అందజేయనుంది. ఈ మేరకు ఆర్టీసీ డిపోల్లో వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గుంటూరు జిల్లాకు దాదాపు 200కు పైగా ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే బస్సుల్లో మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ వసతి కల్పించాలా లేదా జిల్లాని ప్రామాణికంగా తీసుకొని ఉచిత ప్రయాణ వసతి కల్పించాలా అనే విషయంపై ఇంకా తర్జనభర్జన కొనసాగుతోంది. ప్రభుత్వ నిర్ణయం కోసం ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ అధికారులు ఎదురుచూస్తున్నారు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**ఉచిత బస్సులు !**

ఇక చూస్తే కనుక గుంటూరుకు వంద, నెల్లూరుకు వంద బస్సులు ఇస్తారు. ఆ తరువాత కర్నూలు, కాకినాడ, కడప, అనంతపురం, రాజమండ్రిలకు తలో యాభై వంతున ఈ విధ్యుత్ బస్సులను కేటాయించారు. ఏపీలో నలు చెరగులా తిరిగేందుకు ఉచిత బస్సులు రయ్ రయ్ మంటూ దూసుకు వస్తున్నాయి. అవి తొందరలోనే రోడ్ల మీదకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఉచిత బస్సుల విషయంలో టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటోంది. అదే సమయంలో మిగతా 3వ పేజీలో

## ప్రతిష్టాత్మకంగా శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలి**
**స్థల సేకరణ, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ప్రణాళిక ఉండాలి**
**ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి**
**అధికారులతో గుంటూరు ఎమ్మెల్యేలు నసీర్ , గల్లా మాధవి**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు జిల్లా మూడు దశాబ్దాల కల శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి సూచించారు.

మిగతా 3వ పేజీలో



## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భారీ కేక్ ను కట్ చేసి గజమాలలతో సత్కరించారు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు నరసరావుపేట ప్రముఖ వైద్యులు లాయర్లు జర్నలిస్టులు వివిధ పార్టీ ప్రజా సంఘ నాయకులు ప్రభుత్వ అధికారులతో టీడీపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది కూటమి నేతలు సర్వమత ప్రార్థనలు చేశారు కూటమి నేతలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కార్యకర్తలు మిగతా 3వ పేజీలో

## భూముల రీసర్వేపై అవగాహన ర్యాలీ




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలో దుగ్గిరాల గ్రామంలో భూముల రీ సర్వే పై మంగళవారం రెవిన్యూ అధికారులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దుగ్గిరాల తాసిల్దార్ ఐ. సునీత ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో. జవహర్లాల్ నెహ్రూ పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద ర్యాలీలో పాల్గొనగా తహసీల్దార్ సునీత మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు భూములుకు సంబంధించిన రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుగ్గిరాల పంచాయతీ కార్యాలయంలో బుధవారం (నేడే) సాయంత్రం నాలుగు గంటలకు రీ సర్వేపై గ్రామస.భ జరుగుతుందని చెప్పారు. సభకు గ్రామంలోని రైతులు విధిగా హాజరు కావాలని కోరారు. అవగాహన ర్యాలీలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, ఆర్ఐ. త్రివేణి, డిప్యూటీ ఎంపీడీవో జవహర్లాల్ నెహ్రూ, మండల సర్వే.యర్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద రెవెన్యూ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్ లక్కీ సీనియార్టీ జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచాం

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్ యాజమాన్యములోని పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాల మేరకు అర్హత గల స్కూల్ అసిస్టెంట్ల నుండి గ్రేడ్- 2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించుటకు, తాత్కాలిక సీనియారిటీ జాబితా జిల్లా విద్యాశాఖాధికారి వారి వెబ్ సైట్ నందు పొందుపర్చాని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లు అందరూ వెబ్సైట్ లింక్ deognt.blogspot.comలో ఉన్న సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరములు ఉంటే తేది. 15-04-2025 నుండి 20-04-2025 లోపు జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు వారి కార్యాలయమునకు తెలియజేయాలని కోరారు. గడువు ముగిసిన తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబొమ్మన్నారు. ఇప్పటికే మునిసిపల్ యాజమాన్యంలోన్ని ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను కూడా పొందుపరచి ఉన్నామన్నారు. అర్హత గల ప్రతి స్కూల్ అసిస్టెంటు తప్పనిసరిగా జాబితాను సరిచూసుకొని, అభ్యంతరాలను, అప్పీళ్ళను నిర్దిష్ట సమయంలో అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

## పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు

### "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్ లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను "షైనింగ్ స్టార్స్-2025" పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన "షైనింగ్ స్టార్స్-2025" కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్ లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదేశించడం జరిగిందన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని, అన్నివిధాలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. విద్యార్థులు లక్ష్యం కోసం పనిచేయాలని, చిన్నచిన్న ఆటుపోట్లు ఎదురైనా తట్టుకోవాలని సూచించారు.

## బహుళ ప్రయోజనాల గల కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం




**గుంటూరు మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలో బహుళ ప్రయోజనాలను అందిస్తున్న కోనో కార్పస్ మొక్కలను రక్షించుకుందామని ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ ఎ.ఆర్. రెడ్డి, సిసిఎంబి పూర్వ డైరెక్టర్ డాక్టర్ సి. హెచ్. మోహన్ రావు, జన విజ్ఞాన వేదిక పూర్వ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జీవ శాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై మీడియా సమావేశం వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, యోగివేమన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ కోనోకార్పస్ మొక్కపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పరిశోధనలు జరిపిన ప్రొఫెసర్ ఎ.ఆర్ రెడ్డి ప్రసంగిస్తూ మొక్కలన్నిటిలో అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకొని అత్యధిక ఆక్సిజన్ ను అందిస్తున్న మొక్క కోనోకార్పస్ అని తన పరిశోధనలో తేలిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోనోకార్పస్ పై జరిపిన పరిశోధనలన్నీ మంచి ప్రయోజనాలున్నాయని పేర్కొన్నాయన్నారు. తక్కువ నీరున్నా బ్రతుకుతుందని, ఎలాంటి నిర్వహణ వ్యయం ఉండదని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో అపోహలను నమ్మి మంచి ప్రయోజనాలు గల కోనోకార్పస్ మొక్కలను నరక వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో సగటున ఒక మనిషికి 421 మొక్కలు ఉండగా, బ్రెజిల్ లో 500, అమెరికాలో 470 ఉండగా భారతదేశంలో కేవలం 28 మొక్కలు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలను ఎక్కువ తీసుకుంటుందనే ప్రచారం అవాస్తవమని, నీటి లభ్యత లేని దుబాయ్, సౌదీ అరేబియాలో కోనోకార్పస్ మొక్కలను విరివిగా పెంచుతున్నారని తెలిపారు. కోనోకార్పస్ గుబురుగా పెరగడం వల్ల పక్షులు గూళ్ళు పెట్టుకోలేవన్నారు. ప్రతి మొక్క నుండి అన్ని ప్రయోజనాలు పొందలేమని, కొన్ని పండ్లు ఇస్తాయని, కొన్ని పూలు ఇస్తాయని, మరికొన్ని నీడను, కలపను ఇస్తాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బాధ్యతాయుత స్థానంలో, గౌరవప్రదమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కోనోకార్పస్ మొక్క ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డై ఆక్సైడ్ ను విడుదల చేస్తుందని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలుగు రాష్ట్రాలలో వాల్టా చట్టాన్ని అమలు చేయడం లేదని, చెట్లను నరికిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో చెట్లను నరకడం మనుషులను నరికినట్టే భావించాలని తీర్పునిస్తూ ప్రతి నరికిన చెట్టుకి లక్ష రూపాయల పెనాల్టీ విధించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోనోకార్పస్ చెట్లను నరికే కార్యక్రమాన్ని కొనసాగిస్తే సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేస్తామన్నారు. మొక్కల మాఫియా అబద్దాలను ప్రచారం చేస్తుందన్నారు. కోనోకార్పస్ విదేశీ మొక్క అని ప్రచారం చేస్తున్నారని, మనదేశంలో ఉన్న సగం మొక్కలు విదేశాల నుండి వచ్చినవేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.యన్. రెడ్డి, జీవశాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ, వి.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## క్లస్టర్ విధానంతో ఇబ్బందులు పడనున్న వీఆర్వోలు

- అర్హులైన వీఆర్వోలకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి
- రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు రవీంద్ర రాజు, అప్పలనాయుడులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రం లోని ఉమ్మడి 13 జిల్లాలలో గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశాలు నిర్వహించాలని, గత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా సోమవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలోగ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామని రాష్ట్ర అధ్యకులు, దూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు పేర్కొన్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమావేశం. పల్నాడు జిల్లా అధ్యకులు, ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ ఆరు ముళ్ళ నాగేశ్వరరావు అధ్యక్షతని ఏపీ ఎన్జీవోస్ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యకులు, దూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు హాజరవడం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా సమావేశం అనంతరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈ కింద సమస్యలను చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి ప్రభుత్వం దృష్టికి వీఆర్వోల సమస్యలు తీసుకువెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.రాష్ట్రంలో జరుగుతున్న రేష నలైజేషన్ ప్రక్రియలో జరుగుతున్న క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలను కలిసి ఒక క్లస్టర్ చేసి ఒక వీఆర్ ను నియమించడంతో ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 7500 మంది క్యాడర్ స్ట్రెంత్ తగ్గిపోతుంది. క్లస్టర్ మ్యాపింగ్ రెవిన్యూ ప్రాతిపదికన, భూ విస్తీర్ణం పరిగణలోనికి తీసుకోకుండా జనాభా ప్రాతిపదికన చేయడం జరిగింది. ఇలాచేయడం వల్ల రైతులకు, ప్రజలకు, రెవెన్యూ సేవలు సకాలంలో నిర్వహించలేకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడానికి అవకాశం ఉంది. ఈ విషయంపై పునః పరిశీలించి క్లస్టర్ మ్యాపింగ్ విధానం రెవిన్యూ ప్రాతిపదికన చేయాలని కోరుచున్నాము. అలాగే ఈ క్లస్టర్ విధానం వల్ల మిగిలిపోతున్న 7500 మంది మిగిలిన వీఆర్వోలను ఏమి చేస్తారు. ఏ ప్రాతిపదికన ఎవరినీ మండలాల నుండి, మున్సిపాలిటీ నుండి తీసుకుంటారు, వీరందరికీ ప్రమోషన్లు కల్పిస్తారా, లేక మాతృ శాఖ లో విలీనం చేస్తారా, ముందుగా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నామని వెల్లడించారు. అర్హులైన వీఆర్వోలు అందరికి సీనియార్టీ ప్రకారం ముందుగా ప్రమోషన్ లు కల్పించిన తర్వాత రేషనలైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానం తీసుకొచ్చిన, ఒక సచివాలయనకి ఒక వీఆర్ ఓ ఉండేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, అధ్యక్షులు రవీంద్ర రాజు లతో పాటు ఆర్ శ్రీనివాసరావు, రఘునాధ బాబు, కార్యదర్శి విజయ్ చైతన్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు కాలనీ ని ఏర్పాటు చేయండి : షేక్ పాషావలి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** అర్హులై ఇల్లులేని వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పాషావలి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట, రవాణా సౌకర్యం ఉండే ప్రాంతంలో వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న వికలాంగులకు రాయితీలతో కూడిన పథకాలను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్వో కిరణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అన్వర్ భాషా, మరియు అబ్దుల్ కలాం సేవా సమితి వికలాంగుల విభాగం నాయకులు యు అంజిబాబు, ఎం శంకర్, టీవీ నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





## ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** వేసవిలో ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చేందుకు గుంటూరు నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు స్వచ్ఛ హృదయం చారిబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్ పేర్కొన్నారు. మంగళవారం కొరటిపాడు లోని శాంతినగర్ నందు చలివేంద్రాన్ని తన తల్లి జొన్నలగడ్డ మార్ఛమ్మ చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. తొలిరోజు మంచినీళ్ళతో పాటు చల్లని మజ్జిగను కూడా స్థానికులు అందజేసినట్లు వారు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తన సంపాదన నుండి కొంత భాగాన్ని ప్రతి వేసవికాలం నాడు తాను ఏర్పాటు చేసుకున్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లుగా ఆయన తెలిపారు.నగరంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా నగరానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. దాతలు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేయూతని అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. గుంటూరు నగరానికి ప్రతి రోజు వేల సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల కోసం వస్తుంటారని, ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వారికి దాహం తీర్చుకోవడానికి వీలు కల్గుతుందన్నారు. తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు నా సతీమణి జొన్నలగడ్డ సుజాత సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తనతో పాటు తన కుటుంబ సభ్యులైన అఖిల్ రాజ్, అభయ్ లు అలాగే స్థానిక పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# మానుకొండ జాహ్నవి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే చదలవాడ జన్మదిన వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఎటుచూసిన ఎమ్మెల్యే అరవిందబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మానుకొండ జాహ్నవి పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పైన తనకున్న అభిమానాన్ని చాటుకున్న మానుకొండ జాహ్నవి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పైన తనకున్న అభిమానాన్ని మరోమారు తనకున్న అభిమానాన్ని బాణాసంచాతో తప్పట్లతో తన అభిమానాన్ని చాటు కున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి. అందరి వాడు అరవిందుడు పెదలపాలిట పెన్నిధి మనస్సున మారాజు అతి తక్కువ ఖర్చుతో రోగులకు వైద్యం చేసే మారాజు ప్రజల గుండెల్లో నరసరావుపేట ముద్దుబిడ్డ పల్నాడు గడ్డమీద రెండు దశాబ్దాల తర్వాత ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు జన్మదినం పురస్కరించుకొని మంగళవారం నరసరావుపేట పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అందరిని ఔరా అనిపించింది మానుకొండ జాహ్నవి. పట్టణంలో ఎటు వైపు చూసినా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మానుకొండ జాహ్నవి ఫ్లెక్సీలు మరియు హోర్డింగులను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పైన తమకున్న అభిమానాన్ని చాటుకుంది. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సర్వమత ప్రార్థనలు జరిపి వేద పండితులతో పాస్టర్లు ఆశీర్వచనములతో భారీ ర్యాలీ బయలుదేరింది గుంటూరు రోడ్డు నుండి కూటమి నేతలు గుంటూరు రోడ్డు మానుకొండ జాహ్నా యూత్ మరియు కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులు కోలాహారంగా నరసరావుపేట పురవీధుల్లో నుండి దాదాపుగా నాలుగైదు గంటల పాటు తప్పెట్లతో తీన్మార్లతో యువత ముత్యాలతో తన అభిమానాన్ని చాటుకుంటూ భువనచంద్ర టౌన్ హాల్ వరకు సాగింది భువనచంద్ర టౌన్ హాల్ వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికి 150 కేజీల అతి పెద్ద భారీ కేకులు కట్ చేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు డాక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు గారు అరవింద్ బాబు పైన ఉన్న తనకున్న అభిమానాన్ని చాటుకున్న అభిమానాన్ని బాబుకు అభినందించారు గోనుగుంట్ల కోటేశ్వరరావు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ నాగసరపు సుబ్బరాయ గుప్తా కపిల్వాయి విజయ్ కుమార్ మానుకొండ జాహ్నవి యూత్ కార్యకర్తలు కూటమినేతలు తదితరులు ఈ రాలిలో పాల్గొన్నారు సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో వెల్లది మంది తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారుమానుకొండ జాహ్నవి. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మానుకొండ జాహ్నవిని అభినందిం చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రీసర్వే కు సహకరించాలి : తహశీల్దార్ కిరణ్‌కుమార్

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల మండలంలోని రాయవరం గ్రామంలో రైతులకు రీ సర్వే పై అవగాహన కార్యక్రమం మాచర్ల తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ రీ సర్వేకు సహకరించాలని, ఎవరి పొలాలను వాళ్ళు దగ్గరుండి రీ సర్వే చేయించుకోవాలని, రీ సర్వే చేయించుకోవడం ద్వారా భూ వివాదాలు ఉండవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ఐ, వీఆర్వోలు ఉన్నారు.



# ప్రతిష్టాత్మకంగా శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్ అండ్ బీ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యేలు నసీర్ , గల్లా మాధవి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నసీర్ , గల్లా మాధవి మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయం మంత్రి పెమ్మసాని కృషితో బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమమైందని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లర్ల మధ్య దూరం ఎంత ఉండాలి? సర్వీసు రోడ్డు నిర్మాణ ఎంత మేర చేపట్టాలి? రోడ్డు నిర్మాణం నాణ్యత ఎలా ఉండాలి? ట్రాఫిక్ మళ్లింపునకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? స్థల సేకరణ ఎప్పటిలోగా పూర్తి చేయాలి? ప్రజాభిప్రాయం ఎప్పుడు తీసుకోవాలి? శంకుస్థాపనకు ఏర్పాటు ఎలా చేయాలి? అనే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



కష్టాలలో ఉంటే అరవింద బాబు ఎందాకైనా వస్తారని ఇటువంటి నాయకుడు నియోజవర్గనికి దొరకడం అదృష్టమని అన్నారు ప్రజా హక్కుల కోసం అరవింద బాబు చేసిన పోరాటాలను ఎన్నటికీ మర్చిపోలేని గత ప్రభుత్వంలో అడుగడుగునా అక్రమ కేసులు పెట్టిన ఎప్పుడు వెనకడుగు వేయలేదని కూటమి నేతలు కొనియాడారు. నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలకు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు గతంలో తనతో పాటు పోరాటాలలో ఉండి కష్టపడి తమను గెలిపించిన కూటమి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు నియోజవర్గంలో ప్రతిరోజు అందుబాటులో ఉంటానని ఇటువంటి చిన్న సహాయం ఉన్న ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని తెలియజేశారు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు ప్రజాసంఘ నేతలు మహిళలు వేలాదిగా పాల్గొని ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ...

# త్వరలో ఏపీ రోడ్లపైకి ఉచిత బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి భారం కాకుండా కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. విద్యుత్తుతో నడిచే బస్సులను ఉచితంగా తిప్పేందుకు ప్రభుత్వం కొత్త ప్లాన్ ని రెడీ చేసింది. విద్యుత్ తో నడిచే బస్సులకు పెద్దగా భారం పడదు, అదే సమయంలో ఆర్టీసీకి కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఉండవని అంటున్నారు. ఇక ఉచిత బస్సులను కూడా కేవలం జిల్లాల పరిధిలో మాత్రమే తిప్పుతారు. అంటే రాష్ట్ర స్థాయిలో ఈ ఇచిత బస్సులలో ప్రయాణం కుదరదు అన్న మాట. ఆ విధంగా చూసినా ప్రభుత్వానికి మరింత భారం కాకుండా కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. విద్యుత్తుతో నడిచే బస్సులను ఉచితంగా తిప్పేందుకు ప్రభుత్వం కొత్త ప్లాన్ ని రెడీ చేసింది. విద్యుత్ తో నడిచే బస్సులకు పెద్దగా భారం పడదు, అదే సమయంలో ఆర్టీసీకి కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఉండవని అంటున్నారు. ఇక ఉచిత బస్సులను కూడా కేవలం జిల్లాల పరిధిలో మాత్రమే తిప్పుతారు. అంటే రాష్ట్ర స్థాయిలో ఈ ఇచిత బస్సులలో ప్రయాణం కుదరదు అన్న మాట. ఆ విధంగా చూసినా ప్రభుత్వానికి మరింత భారం కాకుండా చూసుకుంటున్నారు. మరో వైపు చూస్తే కొత్తగా ఏకంగా ఏడెనిమిది వందల ఉచిత బస్సులను నడపనున్నారు. ఎక్కువగా సిటీలకు వీటిని కేటాయిస్తారు అని అంటున్నారు. సిటీలలో ఎక్కువగా మహిళలకు బస్సు ఉచితంగా అందిస్తే మేలు జరుగుతుంది అన్నది కూడా ఉంది. దాంతో ఈ ఉచిత బస్సుల పెద్ద ఎత్తున కొనుగోలు చేయాలని కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. మొదటి దశలో ఏడెనిమిది వందల విద్యుత్ బస్సులను కొంటారు. వీటిని విశాఖపట్నానికి ఏకంగా వందకు పైగా బస్సులను కేటాయిస్తున్నారు. అదే విధంగా మరో మెట్రో సిటీ అయిన విజయవాడకు సైతం వందకు పైగా బస్సులు ఇస్తున్నారు. ఇక చూస్తే కనుక గుంటూరుకు వంద, నెల్లూరుకు వంద బస్సులు ఇస్తారు. ఆ తరువాత కర్నూలు, కాకినాడ, కడప, అనంతపురం, రాజమండ్రిలకు తలో యాభై వంతున ఈ విధ్యుత్ బస్సులను కేటాయించనున్నారు. పుణ్య క్షేత్రం అయిన తిరుపతికి యాభై బస్సులను మంగళగిరికి మరో యాభై బస్సులను ఇస్తున్నారు. వీటిని జనాలు ఎక్కువగా ఉండే చోట నడపడానిని నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ విధంగా ఉచిత బస్సులను ఏపీ రోడ్ల మీద నడపడం ద్వారా తాము ఇచ్చిన హామీని నెరవేర్చుకుని మహిళల కష్టాలను తీర్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అదే విధంగా ఉభయ తారకంగా ఈ పథకం ఉండేలా చూసుకుంటోంది. దీని వల్ల ఆర్టీసీకి కానీ ప్రభుత్వానికి కానీ పెద్దగా ఆర్థిక భరం పడకుండా ఉంటుంది. ఇతర రాష్ట్రాలలో ఉచిత బస్సు హామీని ప్రమాణం చేసిన వెంటనే ప్రారంభించి ఆర్థిక ఇబ్బందుల పాలు అయ్యారు. ఇపుడు వాటి నుంచి ఏపీ ప్రభుత్వం సరైన పాఠాలు నేర్చుకుని కాస్తా ఆలస్యం అయినా అమలు చేస్తోంది. సో ఈ పథకం తొందరలోనే ఏపీలోని మహిళలకు అందబోతోంది. వారు ఈ ఫలితాలను అనుభవించబోతున్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన



**మంగళగిరి మేజర్ న్యూస్ :** పారిశుధ్యం పై స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. రోడ్డు పక్కన వేసిన చెత్తను, డంపింగ్లను తొలగించి, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కార్పొరేషన్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని వారు కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని పిల్ల వద్దకు వచ్చే వాహనాలలో వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను తెలుపగా తప్పకుండా పరిష్కార చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, కూటమి నాయకులు, నగర పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా దర్బార్" ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్..



**వినుకొండ మేజన్ న్యూస్ :** వినుకొండ పట్టణం కొత్తపేటలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి జరుగుతుంది. కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల సమస్యలను స్వయంగా విని వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు సిఫార్సు చేసి ఆదేశించడం జరుగుతుంది. సమస్యలు ఉన్నవారు ప్రజా దర్బార్ కు హాజరై నేరుగా చీఫ్ విప్ జీవి దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా కోరడమైనది.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం సాధించిన కొప్పురావూరు నివాసి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొప్పురావూరు గ్రామానికి చెందిన స్ఫూర్తి మహిళా సంక్షేమ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ :టి. ఉషారాణి 17 దేశాల నుండి డిసెంబర్ ఒకటవ తేదీన ఒకటి 1/2 /2024. సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు హీల్లెల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు మాస్టర్ అగస్టీన్ దండంగి వారి ఆధ్వర్యంలో వీడియో రికార్డు చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగింది గంటసేపు నాన్ స్టాప్ కీబోర్డ్ 1090 మంది బుక్ టైం లో ప్లే చేసినారు వీడియోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు వీక్షించి ఎంపిక చేసినారు సోమవారం హైదరాబాద్ మణికొండలో నిర్వహించిన ప్రోగ్రాంలో హీల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండంగి ముఖ్య అతిథులు బ్రదర్ అనిల్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్.అడ్జుడికేటర్ ఆనంద్ రాజేంద్రన్ వారి చేతుల మీదగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ మెడల్ బహుకరించడం జరిగినది.స్ఫూర్తి మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ సంగీతం పట్ల మక్కువ పెంచాలని ఆనంద జీవితానికి మార్గాలను చూపాలని అన్నారు. భారతదేశం లో పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో విధంగా దేశానికి సేవలు చేయాలని కోరారు.

# ఘనంగా ముగిసిన ఎస్ఆర్ఎం ఉద్యోగుల క్రీడా పోటీలు





**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉద్యోగుల క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. సోమవారం సాయంత్రం జరిగిన పోటీల ముగింపు సభలో విజేతలకు ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ నెల ఒకటో తేదీన వైస్ భాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా పోటీలను ప్రారంభించారు. యూనివర్సిటీకి చెందిన మానవ వనదులు, స్పోర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రికెట్, త్రో బాల్, క్యారమ్స్, చెస్, బాడ్మింటన్ శ్రీకాంశాల్లో పోటీలు జరిగాయి. యూనివర్సిటీలోని అన్ని విభాగాలకు చెందిన 340 మంది ఉద్యోగులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. క్రికెట్ పోటీల్లో సీఎస్ఈ ప్రొఫెసర్స్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్స్ గా అడ్మిన్ టీమ్ నిలిచింది. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ఉదయరాజ్, బెస్ట్ బౌలర్గా హెచ్ఆర్ అన్వేష్, బెస్ట్ ఫీల్డర్గా డాక్టర్ రంజిత్ భాపాలు ఎంపిక కాగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను ఉదయరాజ్ దక్కించుకున్నారు. మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను వేదశ్రీతో పాటు మోని కైవసం చేసుకున్నారు. త్రోబాల్ పోటీల్లో అడ్మిన్ టీమ్ విజేతగా నిలిచింది. కాగా క్యారమ్స్ లో కె శ్రీనివాసరావు నవ్యకళలు విజేతలు కాగా, రోప్ స్కిప్పింగ్లో రేణుకుబాబు, రత్నప్రభ, బాడ్మింటన్ సింగెల్స్లో ఉదయరాజులు విజేతలుగా నిలిచారు. విజేతలకు యూనివర్సిటీ వీసీ మనోజ్ కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ సీ బామి, హెచ్ర్ డైరెక్టర్ ఐజర్ సామల జిరార్జ్, డైరెక్టర్ జి. సూప్ సూర్యవంశీ కులను ప్రదానం చేశారు. కాగా క్రీడా పోటీలను స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి. అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మిత. కోచ్ వంశీలు సర్యవేక్షించారు.



# గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేసిన సిడిపిఓ





**బొల్లాపల్లి మేజన్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి గ్రామంలో గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ బి అరుణ అన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పోషణ పక్షోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ బి అరుణ మాట్లాడుతూ గర్భిణీ నమోదు నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు 1000 సరియైన పోషకాహారం ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలుచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించిన అగ్నిమాపక శాఖ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వేసవి కాలంలోనే జరుగుతాయని, అప్రమత్తంగా ఉండాలని పిడుగురాళ్ల అగ్నిమాపక సెంటర్ సిఐ కె.శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ప్రారంభించారు. రెండవ రోజుఅయిన మంగళవారం ఆర్టీసీ బస్సు డిపో నందు అగ్ని ప్రమాద నిరోధక చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు సూచించారు. అవగాహన పరిసి కరపత్రాన్ని విడుదల చేసి ఆర్టీసీ కార్మికులకు అందజేశారు. బస్సు ప్రయాణికులకు కరపత్రాలను పంచి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అశ్వినీ థియేటర్ అనంతరం పట్టణంలోని జివి మాల్ (షాపింగ్ మాల్) సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై తక్షణమే స్పందించాల్సిన చర్యలు గురించి మాకు డ్రిల్ చేసి చూపించారు. ఈ



కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సిబ్బందికి, ప్రయాణికులకు, జీవి మాల్ సిబ్బందికి, అశ్వినీ డీలర్స్ వర్కర్స్ కు అగ్ని ప్రమాద నివారణ పై అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ బి కోటేశ్వర నాయక్, ఆర్టీసీ ఏఎంఎఫ్ఏ రాజా, వర్కర్స్, జీవి మాల్ మేనేజర్ కృష్ణ , జీవి మాల్ స్టాఫ్, అశ్వినీ థియేటర్ మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది, అగ్నిమాపక అధికారి కె శ్రీనివాసరావు, సిబ్బంది పీవీ రమణ, జయ మణికంఠ, పీఎం దాసు, ఈ ధర్మానాయక్, వి ఆంజనేయులు పాల్గొన్నారు.

# కళ్ళు, అవయవ, దేహదానాలపై అవగాహన మరింత అవసరం

**స్టేట్ బాడి డోనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రమణ ఎస్ ఎస్ వి.**



గుంటూరు మేజర్ న్యూస్ : భూదానం, గోదానం, అన్నదానం ల కంటే కళ్ళు,అవయవ, దేహ దానం ల ద్వారా మనిషి పది కాలాలపాటు చిరంజీవిగా బ్రతకవచనని రాష్ట్ర అవయవదాతల సంఘం వ్యవస్థాపకులు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ ఎస్ వి పేర్కొన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నేత్ర అవయవ దేహదానం ల యొక్క ప్రాధాన్యత పై కీర్తిశేషులు వల్లూరి రాజారత్నం, కోటేశ్వరరావుల జ్ఞాపకార్థం కుమారుడు వల్లూరు సదాశివరావు ప్రచురించిన నాలుగు పేజీల కరపత్రాన్ని స్థానిక బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ ఎస్ ఎస్ వి మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన మనిషి అవయవాలు విలువ మూడు కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని మూఢవిశ్వాసాల వల్ల మనిషి మరణానంతరం కాల్చడం ద్వారా బూడిదగా మార్చటం, పూడ్చటం ద్వారా మట్టిలో కలిపేయటం ఆధునిక సమాజంలో అంత తెలివైన పని కాదన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతి ఒక్కరికి అవయవ దానంపై పూర్తి అవగాహన కలిగి ఉంటారన్నారు. మనదేశంలో వివిధ మత, కులాచారాల వల్ల మనిషి మరణానంతరం అనేక అపోహలు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని ఐసీయూలో అవయవాలు అవసరమై ఎదురు చూస్తుంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఐదు లక్షల మంది కిడ్నీ అవసరాల బాధితులు ఉంటే కేవలం 50 వేల వరకు లభించే అవకాశాలు ఉండటం విచారకరమని చెప్పారు. చనిపోయిన మనిషి రెండు నేత్రాల ద్వారా పదిమందికి చూపునివ్వచ్చని తెలిపారు. ప్రతి మెడికల్ కళాశాలలో వైద్య విద్య అభ్యసించే విద్యార్థికి బొమ్మల ద్వారా నేర్చుకునే విద్య కంటే నేరుగా మనిషి శరీర అవయవాల నిర్మాణం పనితీరు గురించి తెలుసుకోవడం ద్వారా మెరుగైన వైద్యులు సమాజానికి లభించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గుండె, కాలేయం, మూత్రపిండాలు అనేక ఆర్గాన్స్ మార్పిడి ద్వారా అనేకమందికి ప్రాణదానం చేయవచ్చునని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి తమ అసోసియేషన్ ద్వారా అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి దేహ, అవయవదాన ప్రాధాన్యతపై పని చేస్తున్నట్లు వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి సేవా కుమార్ మాట్లాడుతూ నేత్ర, అవయవ, దేహదానంలపై ప్రజల ఇప్పుడిప్పుడే చైతన్యం పెరుగుతున్నదని ప్రభుత్వాలు తగినంతగా ప్రోత్సహించాలని తెలియజేశారు. కార్యక్రమానికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థా పకులు మేడూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకట్రావు, విశ్రాంత జిల్లా మలేరియా అధికారి రవీంద్రబాబు, రమణ బాబు, గుంటుపల్లి ఎస్ ఎస్ వి ప్రసాద్ రావు, నాంచారయ్య, ప్రసన్న కుమారి, ఎస్ హెచ్ ఓ మేనేజర్ రాణి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల - జానపాడు రైల్వే బ్రిడ్జిపై చర్చకు సిద్ధమా!



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమలో మాట్లాడిన వైసీపీ నాయకులు. పిడుగురాళ్ల – జానపాడు రైల్వే బ్రిడ్జి పై చర్చకు సిద్ధమా! అని వైసిపి నాయకులు టీడీపీ నాయకులకుకి సవాల్ విసిరారు. 1, 2022లో ట్రాన్స్పోర్ట్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కృష్ణ బాబు ని కనీసం 10 నుంచి 15 సార్లు కాసు మహేష్ రెడ్డి కలిసి, ముఖ్యమంత్రి పెషీ ద్వారా లెటర్ పెట్టించి పిడుగురాళ్ల – జానపాడు బ్రిడ్జి శాంక్షన్ చేయమని కోరడం జరిగిందని తెలిపారు. 2, దానికి అనుగుణంగా కృష్ణ బాబు 2022 ఏప్రిల్ లో సుమారు 38 ప్రపోజల్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తుంటే కాసు మహేష్ రెడ్డి ప్రత్యేకంగా అడగడం వల్ల జాబితాలో ఎక్కడో 32,33 నెంబర్ సీరియల్ గా ఉన్న దాన్ని 5వ నెంబర్ కి తీసుకువచ్చి ఈ బ్రిడ్జి యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగిందన్నారు. 3, తద్వారా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రంలో కేవలం 9 బ్రిడ్జిలు శాంక్షన్ చేస్తే దాంట్లో ఒకటి పిడుగురాళ్లకి రూ .51 కోట్ల రూపాయలతో శాంక్షన్ చేయడం జరిగింద న్నారు. 4, తెలుగుదేశం నాయకులు అంటున్నారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి నిధులు తెచ్చారు అందుకని ఇది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్టే కదా అని వాస్తవమే, అసలు కేంద్ర ప్రభుత్వనికి పన్నుల రూపంలో చెల్లిస్తుంది రాష్ట్రలే కదా? ఈరోజు అమరావతి రాజధానికి, పోలవరానికి నిధులు తెస్తున్నారు కేంద్ర ప్రభుత్వం నుంచి, అది మోడీ ఇచ్చినట్లా.. లేక చంద్రబాబునాయుడు తెచ్చి నట్టా.. అనేది ఒక్కసారి తెలుగుదేశం నాయకులే ఆలోచించుకోవాలన్నరు. తెలుగుదేశం నాయుకులు మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడా లని, అధికారం ఉంది కదా అని అవాకులు చవాకులు పేలితే వారి మర్యాద కోల్పోతారని వైసీపీ నాయుకులు హెచ్చరించారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు : నగర కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని వార్డ్ సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం బ్రాడీపేట, కోబాల్ట్ పేట, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం, ఏటి అగ్రహారం, చుట్టగుంట జంక్షన్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలతో మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ తో మాట్లాడగా, వారు స్థానికంగా పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి కుక్కల సమస్యలపై తమ దృష్టికి తెచ్చారని, నగరంలోని 206 వార్డ్ సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరమత్తుల ఫైల్ ని అక్కడే ఓకే చేసి, త్వరగా పనులు ప్రారభించాలని డిఈఈని ఆదేశించారు. త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిజ్ మరమత్తుకు గురవ్వడం గమనించి, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బ్రాడీపేట వైపు పీకలవాగులో తీసిన సిల్ట్ తొలగించక పోవడం, స్థానికులు కూడా అక్కడే వ్యర్థాలు వేయడం గమనించి తక్షణం తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కంకర గుంట ఆర్యుబి వద్ద జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, వేగంగా చేపట్టాలన్నారు. చుట్టగుంట జంక్షన్ లో పర్యటించి, అవుట్ ఫాల్ డ్రైన్ విస్తరణ చేపట్టడానికి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, మధుసూదన్, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ పోస్టింగ్‌లలో లోతేటి శివశంకర్ పేరు లేకపోవడంపై సందిగ్ధం



**నరసరావుపేట. మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్ పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) ఆదేశాల అమలులో జాప్యం, క్యాడర్ కేటాయింపు వివాదాలతో ముడిపడి ఉందని భావిస్తున్నారు.

**-నేపథ్యం**

లోతేటి శివశంకర్‌ను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించాలని క్యాట్ ఫిబ్రవరి 28, 2025న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు స్థానికత (ఏపీ) ఆధారంగా ఇవ్వబడ్డాయి. అయితే, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ) ఈ ఆదేశాలను ఇప్పటివరకు అమలు చేయలేదు. దీంతో శివశంకర్ క్యాట్‌లో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. క్యాట్, డీవోపీటీకి నాలుగు వారాల గడువు ఇచ్చి, ఆదేశాలు అమలు చేయకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, తాజా పోస్టింగ్ జాబితాలో శివశంకర్ పేరు లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

**ఎందుకు ఈ జాప్యం?**

2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఐఏఎస్ అధికారుల క్యాడర్ కేటాయింపులపై వివాదాలు కొనసాగుతున్నాయి. ప్రత్యూష్ సిన్హా కమిటీ మార్గదర్శకాల ఆధారంగా కేటాయింపులు జరిగినప్పటికీ, స్థానికత, సీనియారిటీపై అభ్యంతరాలు ఉన్నాయి. శివశంకర్ కేసు ఈ సమస్యలో భాగమే. క్యాట్ ఆదేశాలను అమలు చేయడంలో డీవోపీటీ జాప్యం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయంపై డీవోపీటీ కార్యదర్శికి క్యాట్ నోటీసులు జారీ చేసింది, కానీ తాజా పోస్టింగ్ జాబితాలో శివశంకర్‌కు స్థానం కల్పించలేదు.

**రాజకీయ, పరిపాలనా ఒత్తిళ్లు**

కొందరు విశ్లేషకులు ఈ జాప్యం వెనుక రాజకీయ లేదా పరిపాలనా ఒత్తిళు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అయితే, ఈ విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. అదే సమయంలో, మరో ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రోస్ కేసులో క్యాట్ ఊరట కల్పించింది. విభజన సమయంలో రోస్‌ను ఏపీ క్యాడర్‌కు కేటాయించినప్పటికీ, ఆయన తెలంగాణలో కొనసాగారు. డీవోపీటీ ఆయనను ఏపీకి వెళ్లాలని ఆదేశించగా, క్యాట్‌ను ఆశ్రయించిన రోస్‌కు తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగే అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో, శివశంకర్ కేసులో డీవోపీటీ ఆదేశాల అమలులో జాప్యం మరింత ప్రశ్నలను లేవనెత్తుతోంది. పోస్టింగ్ లేకపోవడం వల్ల శివశంకర్ కెరీర్‌లో అనిశ్చితి కొనసాగుతోంది. క్యాట్ ఆదేశాలు అమలు కాకపోతే, ఈ విషయం మరింత సంక్లిష్టంగా మారే అవకాశం ఉంది. డీవోపీటీ క్యాట్ ఆదేశాలను పాటించకపోతే, ఇది కేంద్ర పరిపాలనా వ్యవస్థపై విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తుంది.ఇతర అధికారులు: విభజన సంబంధిత క్యాడర్ కేటాయింపు వివాదాల్లో చిక్కుకున్న ఇతర అధికారులపై ఈ కేసు ప్రభావం చూపవచ్చు. లోతేటి శివశంకర్ పేరు తాజా ఐఏఎస్ పోస్టింగ్ జాబితాలో లేకపోవడం, క్యాట్ ఆదేశాల అమలులో జాప్యంతో పాటు, ఆంధ్రప్రదేశ్–తెలంగాణ క్యాడర్ కేటాయింపు వివాదాల సంక్లిష్టతను తెలియజేస్తోంది. డీవోపీటీ తదుపరి చర్యలు, క్యాట్ గడువు (మే 2025) ఈ కేసు దిశను నిర్ణయించనున్నాయి. ఈ విషయంలో పారదర్శకత, వేగవంతమైన చర్యలు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఈ నెల 22న టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాలకు అవకాశం ?



**గుంటూరు, మేజర్ న్యూస్ :** టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 3 నుంచి 9 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేశారు. ప్రస్తుతం మార్కులను ఆన్లైన్లో ఎంటర్ చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 22న రిజల్ట్స్ ప్రకటించే అవకాశముంది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన పరీక్షలకు దాదాపు 6.50%ూ% మంది విద్యార్థులు హాజరయ్యారు.

## బాల బాలికలకు డ్రాయింగ్ పోటీలు




**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో మంగళవారం నాడు ప్రపంచ కళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ చిత్రకారుడు లియోనార్డో డావిన్సీ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచ కళా దినోత్సవం జరుపుకుంటారని పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు విద్యార్థులకు తెలియజేశారు. ఆలోచనలకు రూపం ఇచ్చి అద్భుతాలు సృష్టించేదే కళ అని అన్నారు. లియోనార్డో డావిన్సీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల బాలికలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులకు, కళాభిమానులకు పాఠశాల తరఫున ప్రపంచ కళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం కులవేక్ష వ్యతిరేకంగా సమానత్వం వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వినుకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ యార్లగడ్డ లెనిన్ కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచన మేరకు రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం లెనిన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజం మార్పు కోసం పేదరిక నిర్మూలన కోసం బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని రాజ్యాంగబద్ధంగా ప్రజలకు నిస్వార్థమైన, జవాబుదారితనముతో కూడిన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య, జిల్లా యువమోర్చ జాన్ బాబు, నూజండ్ల మండలాధ్యక్షులు పగడాలలక్ష్మీనారాయ, శావల్యాపురం మండల మాజీ బీజేపీ అధ్యక్షులు పూరేటి పేరయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ అల్లాభక్షు (40)వ్యక్తిగత పనులపై తన ద్విచక్ర వాహనంపై ఈ నెల 8వ తేదీ అనగా మంగళవారం చేబ్రోలు వెళ్లి తిరిగి బోయపాలెం వచ్చే క్రమంలో చేబ్రోలు నారాకోడూరు మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడి గుంటూరు సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ 12వ తేదీ శనివారం మృతి చెందటం జరిగిందని, చేబ్రోలు పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుంటుంబ సభ్యులు తెలిపారు.

# అగ్నిమాపక వార్షికోత్సవాన్ని రెండో రోజు నిర్వహించిన సిబ్బంది







**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు వినుకొండ అగ్నిమాపక కేంద్రము యొక్క కేంద్రాధికారి మరియు సిబ్బంది వినుకొండ పట్టణములో గల ఆర్టీసీ బస్టాండ్ , వెన్నెల సూపర్ మార్కెట్ మరియు కీర్తి సినిమా హాలుల యందు గల సిబ్బందికి మరియు చుట్టుపక్కల ప్రజలకు వేసవి కాలం లో ఫైర్ యాక్సిడెంట్లు జరగకుండా వాటి గురించి అవగాహన కల్పించుడం కోసం డెమో ద్వారా తగు జాగ్రత్త చర్యలు ఎలా తీసుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి బి. నాగేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ మరియు ఆపరేటర్స్ ఎస్వి. రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి. ప్రభాకర్ రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె .మస్తాన్, ఎం. మల్లికార్జునరావు, హోంగార్డ్స్ జి .రామకృష్ణారావు, పి. భాష ఖాన్, డి.మస్తాన్ వలి ,ఎ. శ్రీను పాల్గొనడం జరిగింది.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలించిన ఏడిఏ రవిబాబు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలును పరిశీలిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) వినుకొండ బోయపాటి రవిబాబు అన్నారు. మండలంలోని తిమ్మాపురం, గాంధీనగర్, సాయినగర్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, మిరప, అపరాల పంటలను ఏడిఏ పరిశీలించారు. వరి పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వలన గింజలు రాలిపోవడం జరిగిందని, తద్వారా దిగుబడులు తగ్గుతాయని ఏడిఏ ముందు రైతులు వాపోయారు. ప్రాథమిక పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులుకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. అధిక వర్షాలు వలన పొలాల్లో పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు ఆయన వివరించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు ఏప్పటికప్పుడు సలహాలు ఇస్తూ వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏఈవో యల్.ఏలీషా, రైతు సేవా కేంద్రం సిబ్బంది సునీత కుమారి, పి.అశోక్, నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. - సర్పంచ్ రాగిడి నరేష్



**మాచవరం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాచవరం గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా మాచవరం బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ విగ్రహాలకు సర్పంచ్ రాగిడి నరేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రచించిన రాజ్యాంగం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగిస్తున్నారని రాజ్యాంగం ద్వారానే నేటికీ ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందుతుందన్నారు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రచించారన్నారు అంబేద్కర్ ఆశయాల కనుగొనంగా నేటి యువత పనిచేయాలని సర్పంచ్ కోరారు పార్టీలకు అతీ తంగా మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ వాసులు ఆధ్వర్యంలోనే ఈ జయంతి వేడుకలు నిర్వహించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ టీ షర్టు పంపిణీ తో పాటు పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమం అంబేద్కర్ కాలనీ యూత్ పాల్గొన్నారు.

# దెబ్బ తిన్న పంటల పరిశీలన : సుగుణా బేగం





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని గాంధీనగర్, రవ్వారం గ్రామాలలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం మంగళవారం పరిశీలించారు. ఈ క్షేత్ర సందర్శనలో వరి, మినుము పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వలన గింజలు రాలి, తద్వారా కొంతమేరకు దిగుబడులు తగ్గుతున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులుకు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత కుమారి, కె.జాహ్నవి, సుధాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలు దైనందిన జీవితంలో ఎవరి పనులు వారే చేసుకోవాలి

## వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఉపకరణాలు ఎంతగానో సహాయ పడతాయని గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. మంగళ వారం గుంటూరు బ్రాడీపేట శారదానికేతన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న జిల్లా ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకారణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె విచ్చేసి మాట్లాడుతూ జన్యుపరమైన, ప్రమాదాల కారణాలు మాత్రమే కాకుండా ఎక్కువ శాతం మేనరికం, దగ్గర దగ్గర బంధువులతో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారానే వివిధ రకాల లోపం కలిగిన చిన్నారులు జన్మిస్తున్నారని ఆమె తెలిపారు మరియు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేనరిక వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారిని సి.వి.రేణుక మాట్లాడుతూ అలిమ్ కో సంస్థ, సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలగల పిల్లలకు, దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లాలో ఈ క్యాంపు నిర్వహించి 237 మందికి విలువైన పరికరాలను ఈ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

**దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ వివరాలు:**

పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో 237 మంది అర్హులైన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కోసం 19 లక్షల 61 వేల 674 రూపాయల విలువ చేసే క్రింది ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుంది.

- బ్యాటరీతో పనిచేసే మోటరైజ్డ్ ట్రైసైకిల్ విత్ బాక్స్ -11
- ట్రై సైకిళ్ళు -8
- సి.పి. వీల్ చైరులు- 32
- వినికిడి యంత్రాలు -43
- టి ఎల్ ఎం (కిట్స్) -66
- రోలేటర్స్- 14
- బ్రెయిలీ కిట్స్ 21
- విజువల్ ఇంపేయిర్మేంట్ కిట్-1
- వీల్ చైర్స్ - 62

**2032 మంది సిడబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు అలవెన్సుల పంపిణీ:**

2004-25 సంవత్సరంలో జిల్లా లో ఉన్న విభిన్న ప్రతిభావంతులైన 2032 మంది సిడబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు నాలుగు రకాల అలవెన్సులకు గాను. మొత్తం రూ.52 లక్షల 39 వేలు వారి వ్యక్తిగత ఖాతాలకు జమచేయడం జరిగినది. సమగ్ర శిక్ష, భవిత పాఠశాలల్లో క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ శిబిరాలను నిర్వహిస్తుంది. ప్రతి మండలంలో నెలలో ప్రతి సోమవారం, మంగళవారం, బుధవారం మొత్తం నాలుగు శిబిరాలు, జిల్లాలో మొత్తం 72 శిబిరాలు నిర్వహిస్తుంది. 6 మంది ఫిజియోథెరపిస్ట్ లు ఈ శిబిరాలు ద్వారా 193 మంది పిల్లలకు సేవలు అందిస్తున్నారు. గృహ ఆధారిత విద్య, సమగ్ర శిక్ష, గుంటూరు ఐ ఈ ఆర్ పి ద్వారా నెలలో ప్రతి 1,3,4 శని వారములలో పాఠశాలలకు హాజరు కాలేని తీవ్రమైన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకి రోజువారీ జీవన నైపుణ్యాలపై గృహ ఆధారిత విద్యను అందిస్తోంది. ప్రతి మండలంలో 10 మంది పిల్లలు చొప్పున మొత్తం 180 మంది పిల్లలు గృహ ఆధారిత విద్య అందించడం జరుగుచున్నది. జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి సీవీ రేణుక మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 237 మంది ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు 16 రకాల విలువైన ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలగల విద్యార్థులను జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్ టిలు, తల్లిదండ్రులు సమక్షంలో అవసరమైన విద్యాబోధనలు, ఫిజియోథెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్య శాఖాధికారులు బి.వి రమణయ్య, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకి ఆర్థిక సాయం



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం లో చిలకా ఆంధ్రియ ఇళ్లు కారిపోయింది. .పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశంతో గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున ఆర్థిక సాయం, ప్రభుత్వం తరపున గ్రామ రెవెన్యూ అధికారి నిత్యావసర సరుకులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ , వేజండ్ల నీటి సంఘం అధ్యక్షులు గవిని రవీంద్ర ,పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేజండ్ల సుధాకర్ , గుంటూరు జిల్లా తెలుగు యువత కార్యదర్శి దాసరి రాజేష్, బూత్ కన్వీనర్ మోపర్తి అనిల్ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు లింగాల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఎమ్మెల్యే గల్లా మాధవి





**గుంటూరు మేజర్ న్యూస్ :** క్రీడలు శారీరిక దారుణ్యానికి ఉపయోగకరంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. పరుచూరి వీర రాఘవులు సేవా సంఘం ఆధ్వర్యంలో పరుచూరి సంజీవరావు అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిర్వీరమైన క్రీడలను ప్రోత్సహించేందుకు ఇటువంటి గవర్నమెంట్లు ఉపయోగకరంగా ఉంటాయని ఆమె తెలిపారు. సంజీవరావు తండ్రి పేరున నల్లపాడు రైల్వే గ్రౌండ్స్ లోని ఏర్పాటుచేసిన టోర్నమెంటుకు సుమారు జిల్లా స్థాయిలో 100కు పైగా జట్లు పాల్గొనడం అభినందనీయమని తెలిపిన ఆమె భవిష్యత్తులో ఇటువంటి టోర్నమెంటులు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేవారికి తమ సహాయ సహకారాలు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మేయర్ మీరా సజల, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, టిడిపి నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసే అవకాశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నిరుద్యోగులకు తీపి కబురు అందనుంది. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక అంశాలపై చర్చించనున్నారు. పలు అంశాలకు ఆమోదం తెలుపనున్నట్లు తెలుస్తోంది. జాతీయ ఎస్సి కమిషన్ నుంచి వర్గీకరణ డాక్యుమెంట్ ఏపీ ప్రభుత్వానికి చేరింది. దీనిపై ఈ రోజు జరుగుతున్న కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. అనంతరం 5 రోజుల్లో ఆర్డినెన్స్ విడుదల చేసి ఆ తర్వాత మూడు రోజుల్లో మార్గదర్శకాలను వెల్లడించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు శుభవార్త రానున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారంలో విద్యాశాఖ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఈ ఏడాది జూన్ నాటికి 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ వేదికగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపిన విషయం తెలిసిందే.

# టేస్టింగ్ సాల్ట్ వాడకం ఆరోగ్యానికి హానికరం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిల్ హబ్ నందు ఏ.పి. వినియోగదారుల సంఘం ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వినియోగించే టేస్టింగ్ సాల్ట్ చాలా ప్రమాదకరమని అది చైనా నుంచి పురుగుమందుగా భారతదేశానికి దిగుమతి అవుతుందని, దానిని ఆహార పదార్థాలలో ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వాళ్ళు ఎక్కువగా వాడటం వలన ప్రజలు ఎక్కువ అనారోగ్య పాలవుతున్నారని, కాబట్టి టెస్టింగ్ సాల్ట్ వినియోగించిన ఆహార పదార్థాలను తినవద్దని తెలియజేశారు. అలాగే అందరూ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, నష్టం జరిగినప్పుడు కొత్త వస్తువును మరియు నష్టపరిహారంను వినియోగదారుల కోర్టు నుండి పొందే వీలుంటుందని, అందుకు బిల్ తప్పనిసరి అని, తయారీదారుని అడ్రస్ మరియు లైసెన్సు వివరాలు లేని వస్తువులను కొని మోసపోవద్దని, ఆహార పదార్థాలు కొనుగోలు చేసేటప్పుడు తయారు తేదీ, ఎక్స్పైరీ తేదీ, తయారుదారిని వివరాలు, కస్టమర్ కేర్ నెంబర్ మొదలగునవి తప్పనిసరిగా పరిశీలించాలని, గడువు తీరిన వస్తువులను కొని నష్టపోవద్దని తెలియజేశారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ కమీషనర్ వినియోగదారుల అవగాహన నిమిత్తం తయారుచేసిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ లీగల్ అడ్వైజర్ ఆవులమంద కమలాకర్, స్కిల్ హబ్ ట్రైనర్ షైక్ మీరబి సీనియర్ జర్నలిస్ట్, ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ గౌరవ సలహాదారుడు పొన్నెకంటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కిరణ్ కుమార్, సంస్థ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఓ.రమాదేవి, జర్నలిస్ట్ గణేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెసరకు దక్కని మద్దతు ధర..!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటంతో రబీ సీజన్‌లో సాగు చేసిన పెసరకు మద్దతు ధర దక్కడం లేదు. ఈ పంటకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.8,682 కాగా మార్కెట్‌లో క్వింటా రూ.7,100 నుంచి రూ.7,200 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. 1.37 లక్షల ఎకరాల్లో పెసరను సాగు చేయగా 6 లక్షల క్వింటాళ్లకు పైగా ఉత్పత్తి వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికి 30 వేల క్వింటాళ్లు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం, సాంకేతిక కారణాలతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని చెబుతున్నారు. కూలీల కొరత కారణంగా రైతులు యంత్రాలతో నూర్పిడి చేయడంతో పెసల్లో మట్టి, రాళ్లు వస్తున్నాయి. దీంతో యంత్రం ద్వారా జల్లెడ వేసిన తర్వాతే వాటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం జల్లెడ వేసే యంత్రాలు తక్కువగా ఉండటం కూడా ఈ ఆలస్యానికి మరో కారణం. ఫలితంగా రైతులు తక్కువ ధరకే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుని నష్టపోతున్నారు.

**నిల్వలను విడుదల చేయడమే కారణం**

రాష్ట్రంలో పండే పెసలు ఎక్కువగా తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. నాఫెడ్ గతంలో కొనుగోలు చేసిన పెసర నిల్వలను ఇప్పుడు ఉత్తర భారతదేశంలో మార్కెట్‌లోకి విడుదల చేయడంతో అక్కడ లభ్యత పెరిగింది. తద్వారా మన రాష్ట్రం నుంచి ఎగుమతయ్యే సరకుకు డిమాండ్ తగ్గింది. దీంతో ఇక్కడ క్వింటా రూ.7,100 నుంచి రూ.7,200 చొప్పున కొనుగోలు చేస్తున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీని సందర్శించిన యూఎస్ఏలోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీను యూఎస్ఏలోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ సీ.అగర్వాల్ మహేష్ సందర్శించారు. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్, ఆఫీస్ ఆఫ్ ఐక్యూఏసీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గానన్ యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ సీ.అగర్వాల్ మహేష్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ వర్సిటీ మరియు యునైటెడ్ స్టేట్స్‌లోని గానన్ యూనివర్సిటీ మధ్య మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యా, పరిశోధనా రంగాల్లో సహకారాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో మూడు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. అందులో ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, "కోలాబొరేటివ్ హరైజన్స్: జాయింట్ రీసెర్చ్ ఇనిషియేటివ్స్", మరియు ట్విన్నింగ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇరువురు విశ్వ విద్యాలయాల అధ్యాపకులు పరస్పర విజిట్లు చేయడం ద్వారా నూతన బోధనా పద్ధతులు, పరిశోధనా పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అధ్యయన మరియు పరిశోధన అవకాశాలు అందనున్నాయని వెల్లడించారు. ట్విన్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు మొదటి రెండు సంవత్సరాలు విజ్ఞాన్ యూనివర్సిటీలో, తదుపరి రెండు సంవత్సరాలు గానన్ యూనివర్సిటీలో చదివి, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన డిగ్రీ పొందే అవకాశం కలుగుతోందన్నారు. ఈ ఒప్పందాల ద్వారా విద్యా, పరిశోధన, సాంకేతిక పరస్పర మార్పిడితో పాటు, విద్యార్థులకు గ్లోబల్ ప్రొఫెషనల్ ప్రొఫైల్ అభివృద్ధి చేసే అవకాశాలు విస్తరించనున్నాయని తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.ఎస్.రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మదమంచిపాడు తిరనాళ్లకు పగడ్బందీగా ఏర్పాట్లు : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో చీఫ్ విప్ జీవీ సమీక్షా సమావేశం మదమంచిపాడు వీరాంజనేయులు స్వామివారి తిరనాళ్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యానికి తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొం డ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకోసం మంచనీళ్లు, శాంతిభద్రతల నుంచి తీర్థప్రసాదాల వరకు లోపాలకు తావులేకుండా చర్యలు ఉండాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న వినుకొండ మండలం మందమంచిపాడు శ్రీ వీరాంజనేయస్వామి తిరునాళ్లపై మంగళవారం వినుకొండ తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరనాళ్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయడంలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మరీ ముఖ్యంగా పోలీస్, దేవాదాయ శాఖ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ తరఫున రూ.20 కే ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, ఎప్ప టికప్పుడు బస్సు తిరుగుతూ ఉంటాయన్నారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడే ఉండి అన్నీ పర్యవేక్షిస్తారన్నారు. వైద్యారోగ్య సిబ్బంది 24 గంటలు 3షిఫ్టుల్లో అన్ని అత్యవసర సేవలు, మందులతో అందుబాటులో ఉంటారన్నారు. పంచాయతీరాజ్ సిబ్బంది పారిశుద్ధ్యం పనులు చూస్తారని... మొత్తం ఏర్పాట్లను తాహసీల్దార్ సమన్వయం చేస్తారన్నారు. ఎక్కడా సమన్వయం లోపం రాకూడదన్నీ ఈ సందర్భంగా అధికారులందరికీ ఆయన స్పష్టం చేశారు. భక్తులంతా ప్రశాంతంగా దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్న లక్ష్యం గానే అంతా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ నాయక్,దేవదయ శాఖ సుధాకర్ రెడ్డి, ఫైర్ స్టేషన్ నాగేశ్వరరావు, ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావు, సీఐ శోభన్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ద్వారా ముగ్గురికి ఎంపిక పత్రాలు అందజేత



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా మంగళవారం కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా అర్హులైన ముగ్గురు అభ్యర్థులకు ఆఫీసు సబర్డినేట్ గా నియామక ఉత్తర్వులు అందజేశారు. మొహమ్మద్ యునస్ ను కర్లపాలెం ఎంపీపీ కార్యాలయంలో కాకుమాను వినయ్ ను చుందూరు కార్యాలయం లో ఎం. నంద కిషోర్ నాయక్ ను కొల్లిపర ఎంపీపీ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ లు గా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ నూతన సంవత్సరం ఒక మంచి పనితో ప్రారంభించడం చాలా ఆనందం గా వుంది అని అన్నారు .క్రొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలి అని, తప్పకుండా సి సి ఏ నిబంధనలు తెలుసుకొని పాటించాలి అని, ఆఫీసు లో ఇతర ఉద్యోగులతో మంచిగా ప్రవర్తించాలి అని, చెప్పారు. మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు , డిప్యూటి సీఈఓ సిహెచ్ కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ , ఎ సెక్షన్ ఏవో రాజా రత్నబాబు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలకు మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరణ్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ – సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ – సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.